DD9 వార్త

తెలుగు దినపత్రిక

గురువారం, డిసెంబర్ 11, 2025


# ఓ ఓటరా మేలుకో!

- ఓటుతో నీ గ్రామం తలరాత మార్చుకో
- ఓటు అభివృద్ధికి ఆయుధంలాంటిది
- డబ్బుకు మీ ఓటును అమ్ముకోకండి
- నిజాయితీకే మీ ఓటు వేయండి
- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ పిలుపు
- ఓటు హక్కు , విలువపై ఫ్లెక్సీల ద్వారా చైతన్యం కల్పిస్తూ వినూత్న ప్రచారం



8 లో




# అభ్యర్థుల్లో.. టెన్షన్.. టెన్షన్..

## నేడే ఉత్కంఠతకు తెర

- త్రిమూర్తులు భవిష్యత్తు తేలబోతుంది
- భద్రాద్రి సింహాసనాన్ని అదిష్టించేది ఎవరో
- రామయ్య ఆశీస్సులు ఎవరికి ఉండబోతున్నాయో
- ప్రజలు పట్టం కట్టేది ఎవరికో అని సర్వత్ర ఉత్కంఠత
- భద్రాద్రికి లో పోలింగ్ దే సాయంత్రానికల్లా రిజల్ట్స్
- ఎనిమిది ఏళ్ల తర్వాత భద్రాద్రిలో పంచాయతీ ఎన్నికలు
- కోట్ల రూపాయల 'పంపకాలు' వెనుక ప్రజాతీర్పు ఎటువైపు?
- భద్రాచలం సర్పంచ్ పీఠం దక్కెదెవరికి?
- ఫలితంపై అభ్యర్థుల్లో, ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ!

2 లో

ఎన్నికల అంటే గుర్తొచ్చేది చిన్న పిల్లాడిని అడిగిన చెప్పే మాట ఒకటే డబ్బులు లేకపోతేరాజకీయాలు చెయ్యలేము అని ఎన్నికల ఏవైనా వ్యూహాలు ప్రతివ్యూహాలు అంత డబ్బు చుట్టే తిరుగుతాయి పార్టీ ఏదైనా ప్రొసీజర్ మాత్రం ఒక్కటే,ఇప్పుడు భద్రాచలం ఎన్నికల రోజు రానే వచ్చింది అందరూ ఇన్ని రోజుల చేసిన ప్రచారానికి తుది తీర్పు రోజు ఈ రోజే కాబోతుంది,త్రిముఖుల పోరులో ముగ్గురు కూడా గెలుస్తామనే దీమాతోనే ఉన్నారు. మరి కొద్ది గంటల్లో ఇంకా కొన్ని గంటల్లో రిజల్ట్స్ మొత్తానికి ఎనిమిదేళ్ల తర్వాత ఎన్నికలు రాబోతుండడం అటు ప్రజల్లో ఇటు రాజకీయ నాయకుల్లో పండగ వాతావరణం నెలకొంది మొత్తానికి భద్రాద్రి రామయ్య ఆశిస్సులు ఎవరికి ఉండబోతున్నాయి?భద్రాద్రి వాసులు పట్టం ఎవరికి కట్ట బోతున్నరని ?అనే సర్వత్ర ఉత్కంఠత నెలకొంది

భద్రాచలం, (డిడి9 వార్త)

# భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికలు

- పోలింగ్ సామాగ్రి, సిబ్బంది తరలింపు పూర్తి
- పోలీస్ భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు
- పోలింగ్ ప్రశాంతత వాతావరణంలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

7 లో



భద్రాచలం, డిసెంబర్ 10 (డిడి9 వార్త): భద్రాచలం నియోజకవర్గంలోని సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎన్నికల సామాగ్రిని, పోలింగ్ సిబ్బందిని సెక్టార్లవారీగా పటిష్టమైన భద్రత నడుమ సంబంధిత పోలింగ్ స్టేషన్లకు తరలించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.బుధవారం నాడు భద్రాచలం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారిని పోలింగ్ కేంద్రాలకు పంపారు.

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు పోలీస్ బందోబస్త్

- నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

5 లో



# వెంకటాపురం అభివృద్ధి నా బాధ్యత

- బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమారి
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ

8 లో




# అభ్యర్థుల్లో.. టెన్షన్.. టెన్షన్..

## నేడే ఉత్కంఠతకు తెర

- త్రిమూర్తులు భవిష్యత్తు తేలబోతుంది
- భద్రాద్రి సింహాసనాన్ని అధిష్టించేది ఎవరో
- రామయ్య ఆశీస్సులు ఎవరికి ఉండబోతున్నాయో
- ప్రజలు పట్టం కట్టేది ఎవరికో అని సర్వత్ర ఉత్కంఠత
- భద్రాద్రికి లో పోలింగ్ డే సాయంత్రానికల్లా రిజల్ట్స్
- ఎనిమిది ఏళ్ల తర్వాత భద్రాద్రిలో పంచాయతీ ఎన్నికలు
- కోట్ల రూపాయల 'పంపకాలు' వెనుక ప్రజాతీర్పు ఎటువైపు?
- భద్రాచలం సర్పంచ్ పీఠం దక్కెదెవరికి?
- ఫలితంపై అభ్యర్థుల్లో, ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ!


కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర


బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ


బిజెపి కూటమి సర్పంచ్ అభ్యర్థి బి.హరిచంద్ర నాయక్

**భద్రాచలం, డిసెంబర్ 10 (డిడి9 వార్త)** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం భద్రాచలంలో సుమారు ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి ఎన్నికల పోలింగ్ నేడే డిసెంబర్ 11 ఉదయం 10 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం 12 గంటలకు ముగుస్తుంది. పోలింగ్ జరిగిన కొద్ది గంటల్లోనే ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో భద్రాద్రి పట్టణంలో అసాధారణమైన ఉత్కంఠ నెలకొంది. సర్పంచ్ పీఠం దక్కేదెవరికి అనే అంశంపై అభ్యర్థుల్లో, రాజకీయ వర్గాల్లో, సామాన్య ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా మూడు కూటముల మధ్య రసవత్తరమైన త్రిముఖ పోరు నడిచింది. విజయం తమదేనని ఎవరికి వారే దీమా వ్యక్తం చేస్తుండటంతో, ప్రజల తీర్పు ఎటువైపు మొగ్గు చూపనుంది అనే ఉత్కంఠ పతాక స్థాయికి చేరింది.

### ప్రధాన పార్టీల అభ్యర్థులు, ప్రచార సరళి

ఈ ఎన్నికల్లో ప్రధానంగా మూడు పార్టీల కూటములు అభ్యర్థులను బరిలో నిలబెట్టాయి

-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర సిపిఐ, ఆదివాసి జేఏసీ మద్దతుతో తో ఎన్నికల బరిలో నిలిచారు.

నేపథ్యం-రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈభద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పీఠాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యపై ఆదివాసి జేఏసీ నాయకులు ఒత్తిడి తీసుకురావడంతో, ఆదివాసి ఉద్యమ నాయకులు, మాజీ వార్డు మెంబర్ పూనెం కృష్ణ దొరకు టికెట్ దక్కింది.

### పూనెం కృష్ణ బలం

గత 30 ఏళ్లుగా స్థానికంగా నివాసం ఉంటు అందరితో సన్నిహితంగా ఉండే వ్యక్తి.ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిగా, అందరికీ సుపరిచితుడుగా పేరుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్, సీనియర్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ సహా పార్టీ పెద్దలు ఇంటింటి ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ గెలిస్తేనే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని హామీ ఇచ్చారు. ఆదివాసి జేఏసీ మద్దతు, ప్రభుత్వ ఉద్యోగుల ఓటు బ్యాంకు ఈయన గెలుపుకు కీలకం కానుంది.

-బీఆర్ఎస్ కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ బీఆర్ఎస్, సీపీఐ(ఎం), జీడీపీ, ఆదివాసి జేఏసీ కూటమి మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచారు

నేపథ్యం-బీఆర్ఎస్, సీపీఐ(ఎం), గొండ్వాన దండకారణ్య పార్టీ (జీడీపీ), ఆదివాసి జేఏసీ నాయకులు సంయుక్తంగా ప్రజా సేవకై ప్రభుత్వ వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా చేసిన నిస్వార్థ సేవకుడు మానే రామకృష్ణను బరిలోకి దించారు.

### మానే రామకృష్ణ బలం .. 2008

లోనే ఉద్యోగం వదిలి ప్రజా సేవకై వచ్చి, గత 15 సంవత్సరాలుగా ఒకే పార్టీలో నిజాయితీగా కొనసాగుతున్న నిస్వార్ధ నికార్సైన నాయకుడిగా ఈయనకు పార్టీలో , ప్రజల్లో మంచి పేరుంది. వివాదరహితుడుగా, మచ్చలేని వ్యక్తిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. పట్టణంలో బలమైన ఓటు బ్యాంకు ఉన్న సీపీఐ(ఎం), ఆదివాసుల ఓటు బ్యాంకు కలిగిన జీడీపీ మద్దతు, వ్యక్తిగత ప్రతిష్టతో ఈ కూటమి అభ్యర్థి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బీజేపీ కూటమి సర్పంచ్ అభ్యర్థి-బానవత్ హరిచంద్ర నాయక్ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి మద్దతుతో బరిలో నిలిచారు.

నేపథ్యం-ప్రముఖ వ్యాపారవేత్త అయిన బానవత్ హరిచంద్ర నాయక్ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తరపున పోటీ చేస్తున్నారు.

**హరిచంద్ర నాయక్ బలం**

భద్రాచలంలో నేటికీ టీడీపీకి ఉన్న స్థిరమైన ఓటు బ్యాంకు, పవన్ కల్యాణ్ అభిమానుల మద్దతు ఈయనకు బలం. లయన్స్ క్లబ్‌లో పని చేసిన అనుభవం ద్వారా పట్టణంలోని పెద్దలు, ప్రముఖులతో ఉన్న పరిచయాలు గెలుపుకు ఎంతవరకు దోహదపడతాయో వేచి చూడాలి.

### రికార్డు స్థాయిలో "డబ్బు పంపకాలు" ఆందోళన

ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల ఊహించని స్థాయిలో డబ్బు పంపకాలు జరుగుతున్నట్లు జోరుగా పట్టణంలో చర్చ నడుస్తుంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ , కూటమి పార్టీ మూడు ప్రధాన పార్టీలు ఒక్కో ఓటుకు ఒకరిని మించి ఒకరు ఓటర్ల కు డబ్బు ఇవ్వడానికి సిద్ధమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బు పంపిణీకి సంబంధించిన సమాచారం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కోట్ల రూపాయలు పంచుతూ, నేటి రాజకీయ నాయకులు పవిత్రమైన ఓటును అమ్ముకునే పరిస్థితికి తీసుకువచ్చారని, ఇది భవిష్యత్తులో సామాన్యుడు పోటీ చేసే పరిస్థితిని లేకుండా చేస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బు ప్రభావం ఎంత మేరకు ఓటర్ల తీర్పుపై పడుతుందో తేలాలంటే ఫలితాల వరకు ఆగక తప్పదు.

### వేచి చూస్తున్న భద్రాద్రి: ప్రజల తీర్పు ఎటువైపు?

పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కూడా "ఒక్క అవకాశం ఇవ్వండి, శ్రీరాముని సాక్షిగా భద్రాద్రి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసి చూపిస్తాం" అని ప్రజలకు హామీ ఇచ్చారు. నేడు పోలింగ్ ముగియడంతో, ఎన్నికల ఫలితాలు కూడా వెంటనే విడుదల కానున్నాయి. కోట్ల రూపాయల ప్రలోభాలు, ప్రముఖ నాయకుల ప్రచారం, అభ్యర్థుల వ్యక్తిగత నేపథ్యం... ఈ అంశాలన్నింటి మధ్య భద్రాచలం పట్టణ ప్రజలు సర్పంచ్ పీఠాన్ని ఎవరికి కట్టబెడతారు? త్రిముఖ పోరులో ప్రజల తీర్పు ఎటువైపు? అనేది కొన్ని గంటల్లో తేలనుంది. భద్రాద్రి పట్టణంలో సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది

## సింగరేణి పరిరక్షణ కోసం 28న హైదరాబాద్ లో

# జరుగు సమావేశాన్ని జయప్రదం చేయండి

- **సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం.**



**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 11:**

తేదీ 10/12/25న మంచిర్యాల్ లోని సి పి ఐ ఏం ఎల్,న్యూ డెమోక్రసీ కార్యాలయంలోకామ్రేడ్ ఐ కృష్ణ ఐ ఎఫ్ టి యు, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో కొత్త బావులు రావడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయి సింగరేణి బ్లాకులుసింగరేణికే చందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వేలంలోకి పోకుండా నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణి కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సింగరేణి భవిష్యత్ రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉందని కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చి సంస్థలోని కార్మికులకు కార్మిక సంఘాలకు నియంతృత్వ పరిస్థితులు తీసుకు వస్తున్నారని సింగరేణి రక్షించుకోవడం సింగరేణి కార్మికులు కార్మిక సంఘాల కర్తవ్యం అని కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమానికి కలిసి రావాలని మేము చేస్తున్న కృషికి తోడ్పడాలని సమావేశం అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేసింది

ఈ నెల 28వ తేదీన హైదరాబాద్లో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని ఈ సమావేశంలో సింగరేణి కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము,అలాగే జనవరిలో సింగరేణిలో చేపట్టే సింగరేణి పోరుగర్జన విజయవంతం చేయాలని కూడా పిలుపునిస్తున్నాం.తేదీ 14/12/25 న జరగాల్సిన హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశం సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా తేదీ 28/ 12 /25 కు మార్చడం జరిగినది. ఈ సమావేశంలో హెచ్ ఏం ఎస్,ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రియాజ్ అహ్మద్, సారయ్య. ఐ ఎఫ్ టీ యూ,అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ టీ.శ్రీనివాస్, ఐ కృష్ణ,టీ ఎస్ యూ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీ రటి రాజన్న, సమ్మ రాజయ్య, ఏ ఐ ఎఫ్ టీ యూ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల పోషమల్లు, టీ ఎన్ టీ యూ సి,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ముదిగంటి దామోదర్ రెడ్డి, ఐ ఎఫ్ టీ యూ,అద్యక్షుడు కే విశ్వనాథ్. కుమార స్వామి, ఐ రాజయ్య, రాజనర్సు, శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# మంథని–రామగిరి–కమాన్పూర్ మండలాల్లో RTA ప్రత్యేక డ్రైవ్

- **ధృవపత్రాలు లేని వాహనాలపై జరిమానాలు**



**మంథని డిసెంబర్ 10(డీడీ 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని మంథని, రామగిరి, కమాన్పూర్ మండలాల పరిధిలో రవాణా శాఖ (RTA) అధికారులు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, బీమా, లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన అధికారులు పలువురు డ్రైవర్లపై కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధించారు.

ప్రాంతంలోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాలు, క్రాస్ రోడ్ల వద్ద ఆకస్మికంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల ద్వారా వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. చాలామంది ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు డాక్యుమెంట్లలో లోపాలతో ఉన్నట్లు గుర్తించారు. అనుమతులు, బీమా లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని, నిబంధనలు పాటించకపోతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని RTA అధికారులు హెచ్చరించారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని సూచించారు.

ప్రజల భద్రత దృష్ట్యా వాహనదారులు అన్ని ధృవపత్రాలు సమర్పకంగా కలిగి ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

**మంథని, డిసెంబర్-10:- (డిడి9 వార్త)**



పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర ్కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర ్కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే మంథని, ముత్తారం, రామగిరి, కమానపూర్, కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

**మణుగూరు.డిసెంబర్10 (డి డి 9వార్త)**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు,అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల పరిధి లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామని, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డి ఎస్ పి రవీందర్ రెడ్డి తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత నిర్వహించాలని ఆయన సూచించారు. సిబ్బంది ఎవరూ కూడా పోలింగ్ స్టేషన్ దాటి వెళ్లవద్దని, ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే తమను సంప్రదించాలని తెలిపారు. రాజకీయ పార్టీల నేతలు ఎన్నికలు జరిగే సమయంలో ఎటువంటి ర్యాలీలు,ప్రదర్శనలు నిర్వహించరాదని,నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ప్రజల ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 10 (డిడి 9 వార్త);**

నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై నగర పాలక సంస్థ వార్డు అధికారులకు శారదా నగర్ ఉపరితల జలాశయ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో పని చేసే వార్డు అధికారులకు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై అవగాహన కల్పించవల్సిందిగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నగరంలో రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్న తీరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ వారికి వివరించారు. నగరంలోని 13 ఉపరితల జలశయాల ద్వారా సుమారు 40, 500 నల్లా కనెక్షన్స్ కు నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిషన్ భగీరథ ద్వారా మొర్మూర్ పంప్ హౌజ్ , అక్కడి నుండి బి పవర్ హౌజ్ గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఆ తర్వాత గ్రావిటీ ద్వారా నగరంలోని ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ లకు రక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించారు . నీటి శుద్దత ను పరీక్షించడానికి క్లోరిన్ టెస్ట్ చేయడంపై అవగాహన కల్పించారు . అమృత్ మిత్ర పథకం ద్వారా స్వశక్తి మహిళలకు కూడా క్లోరిన్ టెస్ట్ పై అవగాహన కల్పించి వారి సహకారంతో టెయిల్ ఎండ్ పాయింట్ లలో కూడా నీటి శుద్దతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే లీకేజీ మరమ్మత్తులను కూడా స్వశక్తి మహిళా సంఘాల ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ రోజు వారీ కార్యకలాపాల్లో భాగంగా నీటి సరఫరా తీరును కూడా వార్డు అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు గుర్తిస్తే సంబందిత లైన్ మెన్ తో పాటు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , నీటి సరఫరా సూపర్ వైజర్ శశి కుమార్ , వార్డు అధికారులు పాల్గొన్నారు.




# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- స్వతంత్ర అభ్యర్థి యాలం ప్రణీత...

**కన్నాయిగూడెం, డిసెంబర్ 10 (డిడి9వార్త):**

కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామ సర్పంచ్ గా తమను గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి యాలం ప్రణీత అన్నారు. గ్రామ ప్రజలు తనను ఆదరించి లేడి పర్సు గుర్తుపై మీ అమూ ల్యమైన ఓటు వేసి గెలిపించాలని సర్వాయి, చిట్యాల, మల్కాపల్లి, భూపతిపురం గ్రామాల ఓటర్ల ను కోరారు. ప్రజానీకానికి ఏ చిన్న ఆపద కలిగిన అండగా ఉండి వారి వెన్నంటి ఉంటానని చెప్పారు. సర్వాయి గ్రామపంచాయతీ ప్రజల కోసం ఎంతటి సమస్యనైనా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి క్షణాల్లో పరిష్కా రిస్తానని హామీ ఇస్తున్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు, వడ్ల కొనుగోలు కేంద్రం, స్మశాన వాటిక చదును చేయించి శాశ్వతంగా ఉండేలాచూస్తానన్నారు. సర్వాయి గ్రామపంచాయతీ ఆవరణలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, చిట్యాల, భూపతిపురం గ్రామాలను, గ్రామ పంచాయతీలగా ఏర్పాటు చేసే విధంగా, ప్రతి వాడకు సీసీ రోడ్లును, అలాగే మెయిన్ రోడ్ లో కూడా వీధి దీపాలు ఏర్పాటు చేస్తాన న్నారు. ఆదరించి మీ అమూల్యమైన ఓటు లేడి పర్సు గుర్తుకు వేసి గెలిపించాలని యాలం ప్రణీత సర్వాయి గ్రామ పంచాయతీ ప్రజలను కోరుతున్నారు.



# పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి ఎన్నికల బరిలో

- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గొడ్డే వరలక్ష్మిని గెలిపించండి

**పేరూరు, వాజేడు — డీడీ9 వార్త:**

పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచానని పేరూరు పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొడ్డే వరలక్ష్మి, ఆమె భర్త గొడ్డే సాయిబాబా తెలిపారు. పదవీ విరమణ అనంతరం తన సొంత గ్రామానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చామని చెప్పారు.

పేరూరు పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వరలక్ష్మి తెలిపారు. ప్రజలు చూపుతున్న ఆదరణతో తమ గెలుపు ఖాయమని ఆమె దంపతులు విశ్వాసం వ్యక్తం చేశారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

కాంగ్రెస్ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. పేరూరు హోటల్లో దోసెలు వేస్తూ ప్రజలకు పలకరించిన వరలక్ష్మి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పేరూరును అభివృద్ధి పథంలో నడుపుతానని చెప్పారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు**

అరికిల్ల వేణు, నల్లగాస్ రమేష్, కురుసం కృష్ణమూర్తి, ఆత్మకూరు ప్రవీణ్, తిప్పనపల్లి కళ్యాణ్ రాజు, గొబ్బూరి రఘుపతి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సర్పంచ్ పోలింగ్...నిన్న పగలు–రాత్రి గ్రామాల్లో ఉత్కంఠ, హడావిడి

**మంథని డిసెంబర్ 10(డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల వ్యాప్తంగా నేడు ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే సర్పంచ్ ఎన్నికల పోలింగ్ కోసం గ్రామాలు అంతా ఇప్పుడు రాజకీయ ఉత్కంఠతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు, వర్గాల మధ్య చివరి నిమిషపు పరుగులు పెరిగిపోయాయి. అధికార పార్టీ, ప్రతిపక్షాలు, స్థానిక గ్రూపుల మధ్య ప్రాబల్యం కోసం గట్టి పోటీ నెలకొనగా ప్రతి గ్రామం ఒక చిన్న 'బాటిల్‌ఫీల్డ్'గా మారింది.



**పగటి దృశ్యం: ఓటర్లను చేరుకునే చివరి ప్రయత్నాలు**

ఈ రోజు పగల్లో అభ్యర్థులు తమ బృందాలతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లను కోరుతూ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ముత్తారంలోని రాచపల్లి గుండ్లపల్లి, మంథనిలో , రామగిరిలో లద్నాపూర్, కమాన్పూరులో ఇండ్లపల్లి వంటి గ్రామాల్లో ప్రధాన ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధం మరింత వేడెక్కింది. ఫ్లెక్సీలు లేకున్నా గోడపత్రాలు, చిన్న చిన్న వాల్ రైటింగ్స్, చిహ్నాలు గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తూ ఎన్నికల హడావిడిని గుర్తు చేస్తున్నాయి.

వర్గాల ఆధారంగా విభజన ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అభ్యర్థుల ఇళ్ల వద్ద కిటకిటలాడే జనసందోహం, వంట పొగలు ఎగిసిపడే వంటగదులు, అభ్యర్థి అభిమానుల ర్యాలీలు పగలంతా కొనసాగే లక్షణాలు కనిపిస్తున్నాయి.

**రాత్రి దృశ్యం: 'సైలెంట్ క్యాంపెయిన్' పీక్‌కు**

ఎన్నికల నియమావళి ప్రకారం రాత్రి 5 తర్వాత ప్రకటనాత్మక ప్రచారం నిలిచిపోయినా, గ్రామాల్లో 'సైలెంట్ క్యాంపెయిన్' మాత్రం మరింత వేగం పుంజుకుంది. చిన్న చిన్న సమూహాల్లో ఓటర్లను కలవడం, మద్దతుదారులు తమ వర్గ ఓటర్లను కట్టడి చేయడం, గ్రామాల్లోని ప్రభావవంతుల ఇళ్ల వద్ద జరిగిన రహస్య చర్చలు రాత్రి ఆలస్యంగా కొనసాగుతున్నాయి.

కొన్ని గ్రామాల్లో వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఉప్పొంగే ప్రమాదం ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మంథని, రామగిరి మండల కేంద్రాల్లో అదనపు పోలీస్ ఫోర్స్‌ను మోహరించారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చులు నిర్వహిస్తున్నారు.

**రేపటి పోలింగ్: ఉదయం నుంచే క్యూలు**

ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండడంతో గ్రామాల ఓటర్లు తెల్లవారుజాము నుంచే పోలింగ్ స్టేషన్ల వైపు రావొచ్చని అంచనా. పెద్దవారు, మహిళలు ముందుగానే ఓటు వేసేందుకు వస్తారని అధికారులు భావిస్తున్నారు. కొన్ని హాట్‌స్పాట్ గ్రామాల్లో అధికారులు వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను పెట్టి నిఘా పెంచారు.

**ఓటర్లలో ఉత్కంఠ**

ప్రత్యేకంగా వర్గపోరు ఎక్కువగా ఉన్న మండలాల్లో ఓటర్లు కూడా స్పష్టంగా రెండుగా విడిపోయారు. అభ్యర్థుల భవిష్యత్తు, పాత వైరం, గ్రామ అభివృద్ధి, ఉద్యోగాలు, ఇంటి సమస్యలు —— అన్నీ ఈ ఒక్క ఓటుపైనే ఆధారపడి ఉన్నందున గ్రామాల్లో చర్చలు మరింత ఆసక్తికరంగా మారాయి.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**మంథని డిసెంబర్ 10 (డిడి వార్త);**

మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ మాట్లాడుతూ....పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు.



ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శానిటేషన్ లో పనిచేసే మొకద్దాం లను కొనసాగించండి

- నర్సారీ లో పనిచేసే కార్మికులను కొనసాగించండి
- ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్
- అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె అరుణశ్రీ కి వినతి పత్రం అందజేత

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 10 (డిడి 9 వార్త);**

ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ లు ఈరోజు అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జే అరుణశ్రీకి పలు సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగంలో పనిచేసే పది మందిని నాలుగు డివిజన్ లాకు ఒక జోన్ గా ఏర్పాటు చేసి ఆ జోనుకు ఒక మొక ద్దాంను నియమించడం జరిగింది . అలా పదిమంది పనిచేస్తున్నారు. గత 8 సంవత్సరాల పైగా పని చేస్తున్నటువంటి వారిని ఇతర పనులకు వాడుకోవడం మానుకోవాలని తక్షణమే వారి స్థానాలకు వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అట్లాగే మున్సిపల్ ప్రాంతంలోని నర్సరీలో పనిచేస్తున్నటువంటి నర్సరీ కార్మికులను శానిటేషన్ విభాగానికి పంపియడం సరైన విధానం కాదని వారు గత 20 సంవత్సరాలుగా నర్సరీలో పనిచేస్తున్నారని తక్షణమే వారిని నర్సరీలో కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరడం జరిగింది. ర్యాగ్ పిక్కర్ కార్మికులను కూడా ఆదుకోవాలని వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ జె అరుణశ్రీ స్పందించి ఏఐటీయూసీ ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.



# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- **స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**




**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 10 (డిడి 9 వార్త);**

పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538.

ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి X రోడ్,తాండూర్ ఐబి ,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో

**నగదు** : 03 కేసు లలో 6,84,910 లక్షలు సిజ్

లిక్కర్ సంబందించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ 8,57,553

గంజాయి 03 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87,000

పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30,000

**మొత్తం విలువ 16,59,463**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగింది.

- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01 ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగింది .
- రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 35 గన్ లైసెన్లు కలిగినటువంటి 34 మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగింది. 01 ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. 30 లైసెన్సులు 47 గన్స్ బ్యాంకులకు సంబంధించినవి కలవు.
- మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ 02, ఏసీపీ 06, సీఐ30,ఎస్ ఐ లు 95, ఏఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్ 270, కానిస్టేబుల్ 520, హోం గార్డ్స్ 240, ఆర్మ్డ్ సిబ్బంది 170, QRT టీమ్స్ 72, మిగతా సిబ్బంది 200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.





# చర్లలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విస్తృత పర్యటన

- **ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**
- **ఎన్నికల ఏర్పాట్లు, మహిళా యూనిట్ల పనితీరు సమీక్ష**

**చర్ల, డిసెంబర్ 10, (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గారు, భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ మృణాల్ శ్రేష్ఠతో కలిసి బుధవారం చర్ల మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, రాబోయే పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరును కలెక్టర్ సమీక్షించారు.

**ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ**

కలెక్టర్ ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. కొన్ని చోట్ల గుర్తించిన చిన్నపాటి లీకేజీలు, మరమ్మత్తులను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివృద్ధి పనులపై పూర్తి నివేదిక ఇవ్వాలని వైద్య అధికారిని ఆదేశించారు.

**ఎన్నికల పంపిణీ కేంద్రం, పోలింగ్ కేంద్రాల పరిశీలన**

అనంతరం చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, డబుల్‌లాక్ సిస్టమ్‌ను పరిశీలించి, ఎటువంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి కల్పించిన వసతులను పరిశీలించి, వారితో కలిసి భోజనం చేశారు. సుబ్బంపేటలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, వికలాంగులకు ర్యాంపులు, త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు, వెబ్‌కాస్టింగ్ కెమెరాల పనితీరును సమీక్షించారు.

**మహిళా ఉత్పాదక యూనిట్లలో సమీక్ష**

ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను కలెక్టర్ సందర్శించారు. మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బర్ఫీ, చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి వంటి ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలపై చర్చించారు. ఇప్పచెట్ల లెక్కింపు చేపట్టాలని, పండ్లు సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు అవసరమైన సోలార్ డ్రైయర్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్, వైద్యులు, ఎంపీడీవో, జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వాహ్‌వా...ఏం టేస్ట్ బాయ్...

**మంథని డిసెంబర్ 10 (డిడి 9 వార్త);**

సాధారణంగా రాజకీయ నాయకులు చిరు హోటల్‌లకు వెళ్లడం అరుదుగా జరుగుతుంది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో మాత్రమే చిరు వ్యాపారుల వద్ద కన్పిస్తూ ఓట్లు అభ్యర్థిస్తారు. కానీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాత్రం అందుకు బిన్నంగా సాదారణ వ్యక్తిలా అప్పుడప్పుడు సరదాగా కాసేపు అంటూ అలా చిన్నచిన్న హోటల్‌లలో ముచ్చటిస్తుంటారు. బుధవారం రామగిరి మండలం బేగంపేటలో సైతం ఓ హోటల్‌లోకి వెళ్లి బజ్జీలు తిని.. వాహ్‌వా ఏం టేస్ట్ ఉన్నాయ్ బాయ్ అంటూ హోటల్ యజమానికి కితాబిచ్చారు. రామగిరి మండలం బేగంపేట చౌరస్తాలోని సాయిరాం హోటల్‌లో బజ్జీలు, భాదుషా తిని ఆనందం వ్యక్తం చేశారు. కాగా రాజకీయ నాయకుల్లో సాదా సీదా వ్యవహరించడం ఒక్క పుట్ట మధూకర్‌తోనే సాధ్యమని చర్చ సాగుతోంది.

# పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

## - పస్ర ఎస్ఐ అచ్చ కమలాకర్

**గోవిందరావుపేట, డిసెంబర్ 10 డిడి 9 వార్త**

మండల పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద మొత్తం 140 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పస్ర ఎస్ఐ అచ్చ కమలాకర్ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కులను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.

ఎస్ఐ అచ్చ కమలాకర్ మాట్లాడుతూ——

పోలింగ్ స్టేషన్ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోలింగ్ స్టేషన్ పరిధిని దాటి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.

ఇక ఎన్నికల సమయంలో

—

రాజకీయ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు దశల్లో పోలీసులు మరింత అప్రమత్తంగా, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అదేవిధంగా గ్రామాల్లో నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలు మరియు పరిసర ప్రాంతాల్లో గుంపులుగా పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలోకి వచ్చే ఓటర్ల మార్గాల్లో వాహనాలు పార్క్ కాకుండా చూడాలని చెప్పారు.

**సమస్యలు తలెత్తిన వెంటనే సంప్రదించవలసిన నంబర్లు**
**:పస్ర ఎస్ఐ : 8712670085**
**పస్ర పోలీస్ స్టేషన్ : 8712670086**



## కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక సమయం కేటాయించాలి



**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 10 (డిడి 9 వార్త);**

రామగుండం డివిజన్ లో నీ ఎస్ ఓ టు జీఎం కు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంటాక్ట్ కార్మికులకు రెండు గంటలు ఓటు హక్కుకు టైం కేటాయించాల్సిందిగా intuc కాంటాక్ట్ వర్కర్ అవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి కోరారు. బుధవారం జీఎంకు వినతి పత్రం అందించారు. దీని ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని కార్మికులు విధులకు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.



## రాత్రి వేళలో కొనసాగుతున్న పోలీస్ తనిఖీలు ..

**పినపాక, డిసెంబర్ 10 (డి డి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో రేపు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా హోలీ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంది. బుధవారం రాత్రి పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లు అక్రమ నగదు తరలింపు జరగకుండా ఉండేందుకు వాహన తనిఖీలు చేపట్టారు. అలాగే గ్రామాల్లో గొడవలు జరగకుండా ఉండడానికి ప్రత్యేకంగా పోలీస్ టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కావాలని అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి సహకరించాలని కోరారు..

## ఎల్లప్పుడూ ప్రజల వెంట ఉంటా..

- **సర్పంచ్ అభ్యర్థి వాసంపెల్లి నందిని**



**కన్నాయిగూడెం, డిసెంబర్ 10 (డి-డి9వార్త):**

బీజేపీ బలపరిచిన గుర్రెవుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి వాసంపెల్లి నందిని(రమేష్) గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ వెంట ఉంటానని,గ్రామ అభివృద్ధికి తోడ్పాటుతని అన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే గుర్రెవుల గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని కర్తవ్యంగా భావించి అమలు చేస్తానన్నారు. కుటుంబంలా ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో తన గుర్తు బ్యాట్కు ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.గుర్రెవుల గ్రామం మరింత ముందుకు సాగేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో మేడారం పనులు?

- **డిసెంబర్ 4 గడువు 24 కు చేరిక.**
- **ఇంకా ఎక్కడవేసిన గొంగళి అక్కడె అనేరీతిలో పనులు.**
- **రోడ్డు విస్తరణ నత్తనడకనగ సాగడం.**
- **నిద్రవస్థలో ఇంగ్లీష్ మీడియం రోడ్డుపనులు.**
- **ఊరిస్తున్న రోడ్డు పనులు.**
- **భక్తుల సందర్శనకు ఇబ్బందిగ మారే పనులు.**



**ఏటూరునాగారం క్రైం డిసెంబర్ 10 డిడి9వార్త:**

మేడారం మహాజాతర దగ్గర పడుతుంది కాని పనులపై పట్టుసాదించినట్లు కనిపించడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి, ఇంకా ప్రహరి గోడ పనులు అసంపూర్తిగానె ఉన్నాయి, ముందుకు సాగడం లేదు ద్వజస్తంబాలు ప్రతిష్ట వద్దనే ఉన్నాయి, అధికారుల ఆలసత్యమో,కాంట్రాక్టర్ నిర్లక్యమో, పనులు ముందుకు సాగకపోవడంలో అంతరార్థం ఏమిటో? అని అందరు ప్రశ్నిస్తున్నారు, మంత్రుల ఆదేశాలను అధుకారులు ఏమాత్రం లెక్కచేయని విధంగా పనులను చూస్తే తెలుస్తుంది, అధికారుల ఆలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుండడం, ఇలాగైతె భక్తులకు ఇబ్బందికరంగా మారుతుంది, పనులు త్వరితగతిన పూర్తిచేస్తె పూజారులు పూజా కార్యక్రమాలను చేసుకుంటారు, ఇప్పటికే గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై ప్రతిమెలను ప్రతిష్ట చేయాల్సి ఉంది,ఇప్పటికి ఎక్కడిపనులు అక్కడె అనెచందంగా ఉన్నాయి.

**రోడ్డు విస్తరణ నత్తనడకన,,!**

రోడ్డువిస్తరణ పనులు నత్తనడకనగ సాగడం ,ఎప్పుడో పూర్తికావలసిన పనులు ఇంకా కొట్టు మిట్టాడుతున్నాయి, శివరాం సాగర్ చెరువు సమీపం నుంచి పూజారుల ఇండ్లవరకు పనులు చేయడం లేదు, ఐ టి డి ఎ ఎదుట పనులు పాత తారును తొలగించె పనులు నడుస్తున్నాయి,తారు తీయడం కందకంలొ చిప్స్ పోయడం దానిమిద చూర్ణం పోసి ఆ తర్వాత సి సి, రోడ్డు వేయాల్సిఉంది,ఊరిలొ నుంచి ఊరట్టం స్తూపం దాక పనులు కావల్సి ఉంది,కాంట్రాక్టర్ ఎక్కడ పనులు చేసినా ఇంతెనన్నట్లుంది, అధికారులు కూడ నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపనలు వస్తున్నాయి,

**భక్తుల సందర్శనకు ఆటంకం!**

మహాజాతర సమీపిస్తుంది భక్తులు ముందస్తుగా మేడారానికి చేరుకుని మొక్కులు సమర్పిస్తున్నారు,వేలాదిగా వస్తున్న భక్తులకు మరమ్మతులు చేస్తున్న వాహనాలు ఆటంకంగ అవుతున్నాయి,ఎక్కడచూసినా రోడ్డు విస్తరణ జరుగుతుండడం,దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలను ఊరిబయటే నిలుపుకుని పిల్లపాపలతొ కాలినడకన గద్దెలకు చేరుకుంటున్నారు, ఇలాంటి ఇబ్బందులు కలుగుతాయనె మంత్రి సీతక్క పనులు రెండునెలల ముందుపూర్తిచేయలని ఆదేశించారు, అయినప్పటికి అధుకారులు నిర్లక్షదోరణి అవలంభిస్తున్నారు ఎంత చేసిన పనులు జాతర సమయానికి అందేలా కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# సర్పంచ్, వార్డ్ అభ్యర్థులకు ఎన్నికల వ్యయం పై అవగాహన సదస్సు

- **నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**



**డిసెంబర్ 10 డిడి 9 వార్త వెంకటాపురం.**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీల్లో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, నియమ నిబంధనలు, ఇతర ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు బుధవారం వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే అభ్యర్థులపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సమావేశంలో అధికారులు హెచ్చరించారు. 5వేల లోపు ఓటర్లు కలిగిన పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా రూ.150,000 వరకు, వార్డు సభ్యులు 30,000 వరకు మాత్రమే ఖర్చు చేయవచ్చని తెలిపారు. వ్యయ వివరాలను తప్పనిసరిగా ప్రొఫార్మా 1, ప్రొఫార్మా 4 లలో నింపి సమర్పించాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు ప్రతి అభ్యర్థి తన ఎన్నికల నివేదికను మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు జి పి ఎన్నికల పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. మండలంలోని ఎన్నికల పరిస్థితిని అధికారులు వివరించారు. మొత్తం 18 గ్రామ పంచాయతీలలో 60 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారని, 166 వార్డుల్లో 16 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగతా 150 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నామని, మరి కాల గ్రామపంచాయతీ, వెంకటాపురం మేజర్ పంచాయతీలలో ఏడుగురు సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఇతర పంచాయతీలలో బహుముఖ, త్రిముక పోటీలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 25,336 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జిల్లా ఎడిట్ ఆఫీసర్ మానస, మండల పంచాయతీ అధికారి జమ్మి లాల్ తో పాటు 18 గ్రామ పంచాయతీల నుండి సర్పంచ్ వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ప్రాంగణంలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

**భద్రాచలం, డిసెంబర్ 10 (డిడి9 వార్త )**

భద్రాచలం జ్యుడిషియల్ కోర్టు ప్రాంగణంలో బుధవారం రోజున మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం న్యాయమూర్తి వి. శివ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివ నాయక్ మాట్లాడుతూ, 'సమాజంలో అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఏటా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. "జాతి, కులం, లింగం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, భావ ప్రకటనా స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులు ఉంటాయని" ఆయన స్పష్టం చేశారు. పరిస్థితులతో నిమిత్తం లేకుండా ప్రతి వ్యక్తి సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటారని న్యాయమూర్తి వివరించారు. అనంతరం అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని ప్రసంగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ, ప్రజలందరికీ తమ హక్కులపై అవగాహన కల్పించే లక్ష్యంతోనే ఏటా డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. హక్కుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల గురించి తెలుసుకోవడం, వాటి రక్షణ కోసం పోరాడుతున్న వ్యక్తులను, సంస్థలను గౌరవించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది దేవల్ల రాఘవులు, భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి పి. శ్రీనివాసచారీ, సి.హెచ్. నాగ అంబేద్కర్, అవులూరు సత్యనారాయణ, బండారు రమేష్, లలిత, సంధ్య, కోర్టు సిబ్బంది, కోర్టు పీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు

- **పోలింగ్ సామాగ్రి, సిబ్బంది తరలింపు పూర్తి**
- **పోలీస్ భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు**
- **పోలింగ్ ప్రశాంతత వాతావరణం లో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలి**



**భద్రాచలం, డిసెంబర్ 10 (డిడి9 వార్త):**
భద్రాచలం నియోజకవర్గంలోని సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎన్నికల సామాగ్రిని, పోలింగ్ సిబ్బందిని సెక్టార్లవారీగా పటిష్టమైన భద్రత నడుమ సంబంధిత పోలింగ్ స్టేషన్లకు తరలించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.బుధవారం నాడు భద్రాచలం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారిని పోలింగ్ కేంద్రాలకు పంపారు.

గురువారం జరిగే పోలింగ్ కోసం పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక పోలీస్ భద్రత కల్పించారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా సిబ్బందిని చేరవేయడానికి 20 టాటా మ్యాజిక్ వాహనాలు ఏర్పాటు చేశారు. 60 పోలింగ్ స్టేషన్లకు గాను, 60 పీఓలు (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), 240 ఓపీఓలు (మొదటి పోలింగ్ ఆఫీసర్లు) మరియు రిజర్వ్‌గా 50 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు, పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సదుపాయం కల్పించారు. జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, సహాయ ఎన్నికల అధికారి నారాయణ సమక్షంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సులను తీసుకొని వచ్చి పోలింగ్ సిబ్బందికి అందించారు.

**పోలింగ్ విధానంపై సూచనలు**

పోలింగ్ సిబ్బంది ఈరోజు సాయంత్రం వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

11వ తేదీ ఉదయం సెక్టరల్ ఆఫీసర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సుకు సీల్ వేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలి. ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోకుండా సెక్టరల్ అధికారికి లేదా ఏఆర్‌ఓకి తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నుండి గంటకు ఒకసారి పోలింగ్ సరళిని తప్పనిసరిగా ఏఆర్‌ఓకి తెలియజేయాలి. మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగిసే సమయంలో ఓటర్లు ఉంటే స్లిప్పులు అందించి, ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత సామాగ్రిని భద్రత నడుమ తిరిగి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిబ్బంది అందరూ కలిసికట్టుగా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఆర్ఐలు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నాహాలు పూర్తి

**చర్ల, డిసెంబర్ 10 (డిడి 9 వార్త)**
చర్ల మండలంలో గురువారం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో జరిగే పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను, బ్యాలెట్ బాక్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారని అన్నారు. పోలింగ్ బూత్ ల నిర్వహణలో రిటర్నింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఆఫీసర్స్ విధుల నిర్వహణ ప్రధానమని ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఆయన సూచించారు. చర్ల మండలంలోని ప్రజలు పోలింగ్ సమయాన్ని అనుసరించి ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ప్రతి ఒక్కరు సహకరించి కేటాయించిన సమయంలోనే ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కు వచ్చేటపుడు ప్రతి ఓటరు ఓటర్ ఐడి కార్డ్ తెచ్చుకోవాలని ఓటర్ ఐడి కాక ఇతర 16 కార్డులు తెచ్చుకోవచ్చని అవి ఆధార్ కార్డు, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లాంటివి తెచ్చుకోవాలని సూచించారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కుల, మత, వర్గ బేధాలు చూడకుండా ఓటు హక్కుని స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారి ఈదయ్య మాట్లాడుతూ మొదటి విడతలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో 26 పంచాయతీలకు మొత్తం 232 పోలింగ్ స్టేషన్స్, 278 మంది పోలింగ్ ఆఫీసర్స్, 299 మంది అదర్ పోలింగ్ ఆఫీసర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు కొనసాగుతుందని తదనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామన్నారు. ఎన్నికలు జరుగబోతున్న వేళ ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.







# బొజ్జి గుప్ప పాఠశాల ఆకస్మిక తనిఖీ

- **విద్యా ప్రమాణాలు, కిచెన్ షెడ్ పై కలెక్టర్ సంతృప్తి**
- **క్రీడలు, పఠన నైపుణ్యాల పెంపునకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచన**

**దుమ్ముగూడెం డిసెంబర్ 10 ( డిడి9 వార్త )**
దుమ్ముగూడెం మండలంలోని బొజ్జి గుప్ప గ్రామ పంచాయతీ పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలు మరియు విద్యార్థుల విద్యా స్థాయిని సమగ్రంగా పరిశీలించారు.

కలెక్టర్ తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి హాజరు, విద్యా సామర్థ్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు నిర్వహిస్తున్న కిచెన్ షెడ్ ఆవరణలో పెంచుతున్న మొక్కల పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల మంచి అలవాట్లను పెంపొందిస్తుందని ఆయన అన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత పట్ల ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు. కలెక్టర్ విద్యార్థుల రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలను ప్రత్యేకంగా పరీక్షించారు. విద్యార్థులు పఠనంలో మరింత నైపుణ్యం సాధించేందుకు తరగతి గదుల్లో రోజువారీ రీడింగ్ యాక్టివిటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులలో రాయడం, చదవడం నైపుణ్యాలతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ వారికి నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. అనంతరం, గత సంవత్సరం ఏరు ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించినట్లుగానే, ఈ సంవత్సరం కూడా గిరిజన సంప్రదాయాలు, ఆదివాసీల జీవనశైలిని ప్రపంచానికి తెలియజేసేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు వసంతరావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భద్రాచలం ఏజెన్సీలో వెలుగులు నింపుతున్న నల్గొండ రైతు బిడ్డ వైద్య సేవలు

- **పేద రోగుల పట్ల స్నేహభావం,**
- **సికిల్ సెల్ రోగుల బ్లడ్ క్యాంపులలో చురుకైన పాత్ర**

**భద్రాచలం డిసెంబర్ 10 (డిడి9 వార్త)**
భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఒక యువ వైద్యుడు తన నిస్వార్థ సేవలతో ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రైతు బిడ్డ, డాక్టర్ గోపాలకృష్ణ, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తూ, పేద రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. నల్గొండ జిల్లా, మునుగోడు మండలం, కోతులూరు గ్రామంలో జన్మించిన డాక్టర్ గోపాలకృష్ణ, వైద్య విద్యను పూర్తిచేసి భద్రాచలం ఏజెన్సీలో సేవలందించేందుకు వచ్చారు.

డాక్టర్ గోపాలకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.హెచ్.ఎస్. పర్యవేక్షణలో, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణగారి సలహాలు, సూచనల మేరకు విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పేద రోగుల పట్ల స్నేహభావంతో మెలుగుతూ, చికిత్స అందిస్తున్నారు.

ఆయన సాధారణ డ్యూటీలతో పాటు, ఏజెన్సీ ప్రాంతంలో సికిల్ సెల్ ఎనీమియా బాధితుల కోసం నిర్వహించే బ్లడ్ క్యాంపులలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ శిబిరాలకు వెళ్లి రక్తదానం చేసే వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రజలు, రక్తదాన శిబిర నిర్వాహకులు డాక్టర్ గోపాలకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ, సన్మానాలు చేస్తున్నారు. ఒక రైతు కుటుంబం నుండి వచ్చి, ఏజెన్సీ ప్రాంతంలో నిబద్ధతతో పనిచేస్తూ, ఉన్నతాధికారుల దృష్టిలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సేవలు యువ వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని స్థానికులు కొనియాడుతున్నారు.



## ఆశ్రమస్కూళ్లపై ఐటిడీ ఏకు పట్టింపేది..?!!

- అదనపు గదులు లేక తాడ్వాయి హైస్కూల్ లొ ఇక్కట్లు,
- ఏ జి సి కూడ ఓకే భవనంలొ విద్యాబోదన,హాస్టల్ నిర్వహన
- ఎన్నో ఏండ్లుగా ఆశ్రమ స్కూళ్ల లొ సమస్యలు,,,
- కొడిశలె, బయ్యక్కపేటలొబట్ట ల్లేక చలికి విద్యార్థులు,,


**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 10 డిడి9**

గిరిజన ఆశ్రమస్కూళ్ల అభివృద్దిపై ఐటడి ఏ కు పట్టింపులేకుండా పోయిందనె విమర్శలు వస్తున్నాయి, ఏ గిరిజన స్కూల్ ను చూస్తె ఏముంది గర్వకారనం అనేవిదంగా సమస్యలతొ కొట్టుమిట్టాడుతున్నాయి, అధికారులు కూడ ఉన్నామా లేదా అనేవిదంగా డి డి గాని ఏ టి డి ఓ లు ఉన్నారె తప్ప ఏనాడు కూడ ఆశ్రమస్కూళ్లను సందర్శిస్తె కదా సమస్యలు తెలుసేది, కొడిశలలొ మరుగెదొడ్ల మరమ్మత్తులొ ఉన్నాయి,ప్రహరిగోడ శిథిలావస్తలొ ఉంది, ఇప్పుడొ, అప్పుడొ కూలుపోయె విధంగా ఉంది,ఎన్నోదపాలుగ ఈసమస్యలను ఏనాడు ఐటిడి ఏ అధికారులు పట్టించుకోవడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి, బయక్కపేట ఆశ్రమస్కేల్ లొ చద్దన్నం విద్యార్థులు చలికి వనుకుతున్నారు ఈవిషయన్ని పలుదపాలుగ ఐటిడి ఏ అధికారుల దృష్టికి తీసుకెల్లినప్పటుకి పట్టింపులేకుండా పోయిందనె ఆరోపనలు వస్తున్నాయి ఇప్పటికి ఇదేపరిస్తితి నెలకుంది,ఇలాంటి స్కూల్స్ చాలా ఉన్నాయని ఆరోపనలు వస్తున్నాయి, గిరిజనుల అభివృద్ది అంటె ఇదేనా? అని గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు, ఆశ్రమస్కూ ఆశ్రమస్కూళ్లను పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు,ఐటిడిఏ స్కూళ్లను గాలికి వదిలేశారనె ఆరోపనలు వస్తున్నాయి.ఇప్పటికి ఉబ్బందులు పడుతున్నారు. తాడ్వాయిలొ గిరిజన ఆశ్రమ కాలేజిలొ ఓకె భవనంలొ ఇప్పటికి ఏ జి సి కళాశాల విద్యార్థులు చెప్పలేనివిధంగా ఉబ్బందులు పడుతున్నారు,



## ఓ ఓటరా మేలుకో ....
## ఓటు తో నీ గ్రామం తలరాత మార్చుకో

- ఓటు అభివృద్ధికి ఆయుధంలాంటిది
- డబ్బుకు మీ ఓటును అమ్ముకోకండి
- నిజాయితీకే మీ ఓటు వేయండి
- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ పిలుపు
- ఓటు హక్కు , విలువపై ఫ్లెక్సీల ద్వారా చైతన్యం కల్పిస్తూ వినూత్న ప్రచారం






**భద్రాచలం, డిసెంబర్ 10 (డిడి9 వార్త)**

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు వారం రోజుల ముందు నుంచే పట్టణంలో ఓటు హక్కు ప్రాధాన్యతను, ఓటు వినియోగం, డబ్బు ప్రలోభాలపై చైతన్య పరుస్తూ అవగాహనను పెంచే వినూత్న ప్రచారం ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది.

**ప్రలోభాలకు దూరంగా ఉండాలని పిలుపు -**

సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూనెం ప్రదీప్ కుమార్, ఓటర్లకు అత్యంత కీలకమైన సందేశాన్ని ఇస్తూ నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. "ఓ ఓటరా మేలుకో! రూ. 500 కోసం మీ ఓటును అమ్ముకొని, ఐదు సంవత్సరాల భవిష్యత్తును పాడు చేసుకోకండి. నిజాయితీ గల వ్యక్తికి ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి" అనే నినాదంతో కూడిన ఈ ఫ్లెక్సీలు అంబేద్కర్ సెంటర్, సలీం టీ స్టాల్, కోర్టు ప్రాంతం, డిగ్రీ కాలేజీ, మరియు కాలేజీ గ్రౌండ్ వంటి కీలక ప్రదేశాలలో దర్శనమిస్తున్నాయి.

**-- ప్రజాస్వామ్యంపై విశ్వాసం పెంచే ప్రయత్నం**

ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ, విశిష్టతను ఓటర్లకు తెలియజేయడం ద్వారా అభ్యర్థులు డబ్బుతో చేసే ప్రలోభాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. నోటుకు ఓటు అమ్ముకోవడం వల్ల 5 ఏళ్ల బంగారు భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని ఆయన ఓటర్లను చైతన్యపరుస్తున్నారు. అభ్యర్థులు అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం విశ్వప్రయత్నాలు సాగిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రదీప్ కుమార్ చేపట్టిన ఈ ప్రచారం ప్రజల్లో ఆలోచనను రేకెత్తిస్తోంది.

ఈ సందర్భంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, "నేడు జరిగే ఎన్నికల్లో కేవలం నిజాయితీగా, నిస్వార్థంగా సేవ చేసే అభ్యర్థులకు మాత్రమే మీ యొక్క విలువైన ఓటు వేయాలి" అని ప్రజలను ప్రత్యేకంగా కోరారు. స్థానిక పాలనలో నిజమైన మార్పు తీసుకురావడానికి ఓటును ఆయుధంగా ఉపయోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## వెంకటాపురం అభివృద్ధి నా బాధ్యత
## - బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమారి





- ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ

**వెంకటాపురం, డిసెంబర్ 10 (డిడి9 వార్త)**

వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బి.ఆర్.ఎస్. పార్టీ తరపున పోటీ చేస్తున్న బానోత్ విజయ్ కుమారి, ఓటర్లు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అభ్యర్థులకు గుర్తులను కేటాయించిన నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు ఊపందుకోగా, విజయ్ కుమారి మండల కేంద్రంలో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తన మేనిఫెస్టోను వెల్లడిస్తూ, తనకు కేటాయించిన ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సమస్యలు పెరిగాయని, ముఖ్యంగా పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. గ్రామ ఓటర్లు తనకు అవకాశం ఇస్తే, గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని విజయ్ కుమారి హామీ ఇచ్చారు. వాటిలో ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, మురుగునీటి కాలువల నిర్మాణం, వీధి రోడ్ల నిర్మాణం. , అంతరాయం లేని విద్యుత్ సరఫరా. ఇల్లు లేని అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రత్యేక చొరవ చూపుతాను అని అన్నారు. డి దానితో పాటు యువకులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు.

"స్థానిక బిడ్డగా, మీ అందరి బిడ్డగా అక్కున చేర్చుకొని ఆశీర్వదించాలని" విజయ్ కుమారి ఓటర్లను అభ్యర్థించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో టి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు ముడుంబా శ్రీనివాస్, వేల్పూరి లక్ష్మీనారాయణ, ఉదయ్ కిరణ్, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, జాగర శివాజీ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

